06-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - మీరు ఏ కర్మలు చేసినా దాని ఫలము మీకు తప్పకుండా లభిస్తుంది, నిష్కామ సేవ కేవలం ఒక్క తండ్రి మాత్రమే చేస్తారు "

ప్రశ్న :- ఈ తరగతి చాలా అద్భుతమైనది, ఎలా? ఇక్కడ ఏ ముఖ్యమైన శ్రమ చేయాలి?

జవాబు :- చిన్న పిల్లలే కాక వృద్ధులు కూడా కూర్చుని చదువుకునే క్లాసు ఇదొక్కటే. ఈ తరగతి ఎంత అద్భుతమైనదంటే ఇందులో అహల్యలు, కుబ్జలు, సాధువులు కూడా వచ్చి ఒ కానొక రోజు కూర్చుంటారు. ఇక్కడ ముఖ్యమైనది స్మృతి చేయు శ్రమ. స్మృతి ద్వారానే ఆత్మ, శరీరము రెండిటికీ ప్రకృతి చికిత్స జరుగుతుంది కాని స్మృతి చేసేందుకు జ్ఞానము కూడా కావాలి.

పాట :- రాత్రి ప్రయాణికుడా.... (రాత్ కీ రాహీ....)

ఓంశాంతి. మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలు పాట విన్నారు. ఆత్మిక తండ్రి తన పిల్లలకు దీని అర్థమును కూడా తెలియచేస్తారు. విచిత్రమేమిటంటే గీత లేక శాస్త్రాలు మొదలైనవి తయారు చేయువారికి దీని అర్థము తెలియదు. ప్రతి విషయానికి అనర్థమునే వెతికి తీస్తారు. ఆత్మిక తండ్రి ఎవరైతే జ్ఞానసాగరులు, పతితపావనులో వారు కూర్చుని దీని అర్థమును తెలియజేస్తారు. రాజయోగము కూడా ఆ తండ్రే నేర్పిస్తారు. పిల్లలైన మీకు మనము మళ్ళీ రాజాధి రాజులుగా అవుతున్నామని తెలుసు. ఇతర పాఠశాలలలో మేము మళ్ళీ బ్యారిష్టరుగా అవుతున్నామని అనరు. మళ్ళీ అనే పదము ఎవ్వరూ అనరు. 5 వేల సంవత్సరాల క్రితము వలె మళ్ళీ బేహద్ తండ్రి వద్ద చదువుకుంటు న్నామని మీరు మాత్రమే చెప్తారు. ఈ వినాశనము కూడా మళ్ళీ తప్పకుండా జరుగుతుంది. ఎంత పెద్ద పెద్ద బాంబులను తయారు చేస్తూ ఉంటారు. చాలా శక్తివంతమైనవి తయారు చేస్తారు. అలాగే ఉంచుకునేందుకు తయారు చేయరు కదా. ఈ వినాశనము కూడా శుభకార్యము కొరకే కదా. పిల్లలైన మీరు భయపడవలసిన అవసరము లేదు. ఇది కళ్యాణ కారి యుద్ధము. తండ్రి కళ్యాణము చేసేందుకే వస్తారు. తండ్రి వచ్చి బ్రహ్మ ద్వారా స్థాపన, శంకరుని ద్వారా వినాశన కర్తవ్యాన్ని చేయిస్తారని కూడా అంటారు. కావున ఈ బాంబులు మొదలైనవి వినాశనము కొరకే. ఇంతకంటే పెద్ద వస్తువు ఏదీ లేదు. జత జతలో ప్రకృతి భీభత్సాలు కూడా సంభవిస్తాయి. వాటిని ఈశ్వరీయ ఆపదలు అని అనరు. ఈ ప్రకృతి ప్రకోపాలు డ్రామాలో రచింపబడి ఉన్నాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. చాలా పెద్ద పెద్ద బాంబులు తయారు చేస్తూ ఉంటారు. మేము పట్టణాలకు పట్టణాలే సర్వ నాశనము చేస్తామని అంటారు. జపాన్ యుద్ధములో వేసిన బాంబులు చాలా చిన్నవి. ఇప్పుడు చాలా

పెద్ద పెద్ద బాంబులు తయారు చేశారు. ఎప్పుడైతే ఎక్కువ కష్టాలలో పడ్తారో, సహనము చేయలేరో అప్పుడు మళ్లీ బాంబులు వేయడం ప్రారంభిస్తారు. చాలా నష్టముజరుగుతుంది. అది కూడా రిహార్సల్స్ చేసి చేస్తున్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తారు. ఈబాంబులు తయారు చేసేవారికి వేతనము కూడా చాలా ఎక్కువగా లభిస్తుంది. పాత ప్రపంచము వినాశనమౌతుందని పిల్లలకు చాలా సంతోషము కలగాలి. పిల్లలైన మీరు నూతన ప్రపంచము కొరకు పురుషార్థము చేస్తున్నారు. పాత ప్రపంచము తప్పకుండా సమాప్త మౌతుందని వివేకము కూడా చెప్తుంది. కలియుగంలో ఏముందో, సత్యయుగంలో ఏముంటుందో పిల్లలకు తెలుసు. ఇప్పుడు మీరు సంగమ యుగంలోఉన్నారు. సత్యయుగంలో ఇంతమంది మనుష్యులు ఉండరని తెలుసు, కావున వీరందరి వినాశము జరుగుతుంది. ఈ ప్రాకృతిక ఆపదలు కల్పక్రితము కూడా సంభవించాయి. పాత ప్రపంచము సమాప్తమవ్వనే అవ్వాలి. ఆపదలు మొదటి నుండి చాలా సంభవిస్తూనే వచ్చాయి. కాని అవి తక్కువ పరమితిలో జరిగేవి. ఇప్పుడు ఈ పాత ప్రపంచమంతా సమాప్తమవ్వనున్నది. పిల్లలైన మీకు చాలా సంతోషముండాలి. ఆత్మిక పిల్లలైన మనకు పరమపిత అయిన తండ్రి కూర్చొని అర్థం చేయిస్తున్నారు. ఈ వినాశనము మీ కొరకే జరుగుతుంది. రుద్ర జ్ఞాన యజ్ఞము ద్వారా వినాశ జ్వాల ప్రజ్వలితమయిందని మహిమ కూడా ఉంది. గీతలో అనేక విషయాలున్నాయి. వాటి అర్థము చాలా బాగుంటుంది, కాని ఎవ్వరూ అర్థము చేసుకోలేరు. వారు శాంతిని వేడుకుంటూ ఉంటారు. త్వరగా



వినాశనమైతే మనము వెళ్లి సుఖంగా ఉంటామని మీరు అంటారు. తండ్రి చెప్తున్నారు - సతోప్రధానమైనప్పుడే సుఖంగా ఉంటారు. తండ్రి అనేక పాయింట్లు ఇస్తూ ఉంటారు. కాని కొందరి బుద్ధిలో బాగా కూర్చుంటాయి. కొందరి బుద్ధిలో తక్కువగా కూర్చుంటాయి. శివబాబాను స్మృతి చేస్తే చాలని ముసలివాళ్లు అనుకుంటారు. అలాంటి వారి కొరకు, స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయమని తెలుపబడ్తుంది. అయినా ఆస్తిని పొందుకునేస్తారు. జతలో ఉంటారు. ప్రదర్శనీలలో అందరూ వస్తారు. అజామిళుని వంటి పాపాత్ములు, వేశ్యలు మొదలైన వారందరినీ ఉద్ధరించాల్సి ఉంటుంది. పాకీ పని చేసేవారు కూడా మంచి దుస్తులు ధరించి వచ్చేస్తారు. గాంధీగారు అంటరాని వాళ్లను కూడా స్వతంత్రులుగా చేసేశారు. వారి జతలో భోంచేసేవారు కూడా. తండ్రి కూడా వద్దనరు. వీరిని కూడా ఉద్ధరించాలని భావిస్తారు. చేసే పనితో ఎలాంటి సంబంధమూ లేదు. తండ్రితో బుద్ధియోగము జోడించడమే ముఖ్యమైనది. తండ్రిని స్మృతి చేయాలి. నన్ను తాకలేరని ఆత్మ అంటుంది. మనము సతోప్రధాన దేవీ దేవతలుగా ఉండేవారము తర్వాత పునర్జన్మలు తీసుకుంటూ తీసుకుంటూ చివర్లో పతితులుగా అయ్యాము. ఇప్పుడు ఆత్మనైన నేను మళ్లీ పావనంగా అవ్వాలి. సింధ్‌లో ఉన్నప్పుడు ఒక్క కొండజాతి స్త్రీ వచ్చేదని, తాను ధ్యానములోకి వెళ్లేదని మీకు తెలుసు, పరుగెత్తుకొని వచ్చి కలుసుకునేది. తనలో కూడా ఆత్మ ఉంది కదా అని అర్థం చేయించబడేది. తన తండ్రి వద్ద ఆస్తి తీసుకునే అధికారము ప్రతి ఆత్మకూ ఉంది. ఈమెను జ్ఞానము తీసుకోనివ్వవండి అని వాళ్ల ఇంటి వాళ్లకు చెప్పాము. మీ వద్దకు వస్తే మా కుటుంబంలో, వంశములో పెద్ద గొడవలవుతాయని చెప్పేవారు. భయముతో ఆమెను తీసుకెళ్లిపోయారు. కావున ఎవరు వచ్చినా మీరు వద్దనరాదు. అబలలు, గణికలను, కొండజాతి వారిని, సాధువులను మొదలైన వారందరిని ఉద్ధరిస్తారని గాయనముంది. సాధువుల నుండి కొండజాతి వాసుల వరకు అందరినీ ఉద్ధరిస్తారు.

పిల్లలైన మీరిప్పుడు చేసే యజ్ఞసేవ ద్వారా చాలా ప్రాప్తి కలుగుతుంది.అనేకమందికి కళ్యాణము జరుగుతుంది. రోజురోజుకు ప్రదర్శనీ సర్వీసు చాలా వృద్ధి చెందుతుంది.బాబా బ్యాడ్జిలను కూడా తయారు చేయిస్తూ ఉంటారు. ఎక్కడకు వెళ్లినా, వీటిపై అర్థము చేయించండి. వీరు తండ్రి, ఇతను దాదా, ఇది తండ్రి ఇచ్చే ఆస్తి అని వారికి తెలపండి. ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - నన్ను స్మృతి చేస్తే మీరు పావనమైపోతారు. గీతలో కూడా నన్నొక్కరినే స్మృతి చేయండి అనిఉంది. కాని ఇందులో నా పేరు ఎగురగొట్టి కుమారుని పేరును వేసేశారు. రాధా-కృష్ణుల మధ్య గల సంబంధమేదో భారతవాసులకు కూడా తెలియదు. వారి వివాహము మొదలైన ఏ చరిత్ర గురించి కూడా తెలుపరు. ఇద్దరూ వేరు వేరు రాజధానులకు చెందినవారు. ఈ విషయాలను తండ్రే కూర్చొని తెలియజేస్తున్నారు.

ఇది ఒకవేళ అర్థము చేసుకొని శివభగవానువాచ అంటే అందరూ వారిని తరిమేస్తారు. ఇది నీవు ఎక్కడ నుంచి నేర్చుకున్నావు? ఆయనెలాంటి గురువు? అని అడుగుతారు. బ్రహ్మాకుమారీలంటూనే కోపంతో ఎగరిపడ్తారు. ఈ గురువుల రాజ్యాలేసమాప్తమైపోతాయి. ఇలా చాలామంది వస్తారు. వ్రాసి కూడా ఇస్తారు. తర్వాత కనిపించరు.



తండ్రి తన పిల్లలకు ఎటువంటి కష్టమూ ఇవ్వరు. చాలా సహజమైన యుక్తిని తెలియజేస్తారు. ఎవరికైనా పిల్లలు లేకుంటే పిల్లలనివ్వమని భగవంతుని వేడుకుంటారు. పిల్లలు కలిగితే వారిని చాలా బాగా పెంచుతారు, చదివిస్తారు. పెద్దవారైన తర్వాత ఇప్పుడు నీ కాళ్ల పై నీవే నిలబడు అని అంటారు. తండ్రి పిల్లలను పెంచి యోగ్యులుగా తయారు చేస్తారు. అంటే పిల్లల సేవకుడు కదా. ఈ తండ్రి పిల్లలకు సేవ చేసి జతలో తీసుకెళ్తారు. ఆ తండ్రి, తన బిడ్డ పెద్దవాడై తన వ్యాపారములో లగ్నమై నేను ముసలివాడైనప్పుడు సేవ చేస్తాడని భావిస్తారు. ఈ తండ్రి అయితే ఎటువంటి సేవను అడగరు. నిష్కాముడు. ఎంత వరకు జీవించి ఉంటామో, అంతవరకు తనను సంభాళన చేయడం పిల్లల కర్తవ్యమని లౌకిక తండ్రి భావిస్తాడు. ఇటువంటి కోరికలు ఉంటాయి. ఈ తండ్రి చెప్తున్నారు - నేను నిష్కామ సేవ చేస్తాను. నేను రాజ్య పాలన చేయను. నేను ఎంత నిష్కాముడను!ఇతరులు ఏం చేసినా, దానికి ఫలము తప్పకుండా లభిస్తుంది. వీరు అందరికీ తండ్రి. నేను పిల్లలైన మీకు స్వర్గ రాజ్యపదవిని ఇస్తానని అంటున్నారు. మీరు చాలా ఉన్నతమైన పదవిని ప్రాప్తి చేసుకుంటారు. నేను కేవలం బ్రహ్మాండానికి మాత్రమే అధికారిని. నా వలె మీరు కూడా యజమానులే కాని మీరు రాజ్యాన్ని తీసుకుంటారు తర్వాత పోగొట్టుకుంటారు. నేను

తీసుకోను, పోగొట్టుకోను. ఈ డ్రామాలో నా పాత్ర ఇలా ఉంది. పిల్లలైన మీరు సుఖ వారసత్వాన్ని పొందేందుకు పురుషార్థము చేస్తారు. మిగిలిన వారంతా కేవలం శాంతిని వేడుకుంటారు. ఆ గురువులు సుఖము కాకిరెట్టతో సమానమని అంటారు. కనుక కేవలం శాంతిని మాత్రమే వేడుకుంటారు. వారు ఈ జ్ఞానాన్ని తీసుకోలేరు. వారికి సుఖము గురించే తెలియదు. శాంతి-సుఖముల వారసత్వమును ఇచ్చువాడను నేను ఒక్కడినే అని తండ్రి అర్థం చేయిస్తున్నారు. సత్య, త్రేతా యూగాలలో గురువులు ఉండరు, రావణుడు అసలే ఉండడు. అది ఈశ్వరీయ రాజ్యము. ఇది తయారైన డ్రామా. ఈ విషయాలు ఇంకెవ్వరి బుద్ధిలోనూ కూర్చోవు. కావున పిల్లలు బాగా ధారణ చేసి శ్రేష్ఠ పదవిని పొందాలి. ఇప్పుడు మీరు సంగమయుగంలో ఉన్నారు. నూతన ప్రపంచ రాజధాని స్థాపనౌతున్నదని మీకు తెలుసు. కావున మీరు సంగమ యుగములో ఉన్నారు. మిగిలిన వారంతా కలియుగములో ఉన్నారు. వారు కల్పము ఆయువును లక్షల సంవత్సరాలని అనేస్తారు. గాఢాంధకారములో ఉన్నారు కదా. కుంభకర్ణుని నిద్రలో మునిగి ఉన్నారని పాడ్తారు కదా. పాండవులకే విజయము దక్కిందని మహిమ చేయబడి ఉంది.

మీరు బ్రాహ్మణులు. బ్రాహ్మణులే యజ్ఞమును రచిస్తారు. ఇది చాలా పెద్ద బేహద్ ఈశ్వరీయ రుద్ర యజ్ఞము. ఆ హద్దులోని యజ్ఞాలు అనేక రకాలుగా చేస్తూ ఉంటారు. ఈ రుద్ర యజ్ఞము ఒక్కసారి మాత్రమే జరుగుతంది. సత్య, త్రేతా యుగాలలో ఎటువంటి ఆపదలు మొదలైనవి సంభవించవు, కనుక యజ్ఞయాగాదులు మొదలైనవి చేయరు. అవన్నీ హద్దులోని యజ్ఞాలు. ఇది బేహద్ యజ్ఞము. ఇది అనంతమైన తండ్రి ద్వారా రచింపబడిన యజ్ఞము, ఇందులో అనంతమైన ఆహుతి పడ్తుంది.తర్వాత అర్ధకల్పము వరకు ఏ యజ్ఞాలు జరగవు. అక్కడ రావణ రాజ్యమే ఉండదు. రావణ రాజ్యము ప్రారంభ మవ్వగానే ఇవన్నీ మళ్ళీ ప్రారంభమౌతాయి. అనంతమైన యజ్ఞము ఒక్కసారి మాత్రమే జరుగుతుంది, అందులో పూర్తి ఈ పాత సృష్టి అంతా స్వాహా అయిపోతుంది. ఇది బేహద్ రుద్ర జ్ఞాన యజ్ఞము. ఇందులో ముఖ్యమైనవి జ్ఞాన-యోగాలు. యోగము అనగా స్మృతి. స్మృతి అను పదము చాలా మధురమైనది. యోగమనే అక్షరము సాధారణమైపోయింది. యోగము అనే పదానికి అర్థము ఎవ్వరికీ తెలియదు. యోగమంటే తండ్రిని స్మృతి చేయడమని మీరు అర్థం చేయించవచ్చు. బాబా, మీరు మాకు బేహద్ వారసత్వమును ఇస్తారు. ఆత్మ అంటుంది -బాబా, మీరు మళ్ళీ వచ్చారు. మేము మిమ్మలనుమర్చిపోయాము. మీరు మాకు చక్రవర్తి పదవిని ఇచ్చారు. ఇప్పుడు మళ్ళీ వచ్చి కలిశారు. మీ శ్రీమతాను సారము మేము తప్పక నడుచుకుంటాము, ఇలా మీతో మీరే లోలోపల మాట్లాడుకోవాలి. బాబా, మీరు మాకు చాలా మంచి మార్గాన్ని తెలియజేస్తున్నారు. మేము కల్ప-కల్పము మర్చి పోతాము. ఇప్పుడు తండ్రి మళ్ళీ తప్పులేని వారిగా తయారుచేస్తారు. కావున ఇప్పుడు తండ్రినే

స్మృతి చేయాలి. స్మృతి ద్వారానే వారసత్వము లభిస్తుంది. నేను సన్ముఖములోవచ్చినప్పుడు మీకు తెలిపిస్తాను. అంతవరకు మీరు దు:ఖహర్త-సుఖకర్త అని పాడుతూనే ఉంటారు. మహిమ పాడ్తారు కాని ఆత్మను గురించి గాని, పరమాత్మను గురించి గాని తెలియదు. ఇంత చిన్న బిందువులో అవినాశి పాత్ర నిండి ఉందని మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నారు. ఇది కూడా తండ్రే అర్థము చేయిస్తారు. వారిని పరమపిత పరమాత్మ లేక పరమ ఆత్మ అని అంటారు. అంతేకాని వేలాది సూర్యుల వలె పెద్దగా లేరు. నేను టీచరు వలె చదివిస్తూ ఉంటాను. ఎంతమంది పిల్లలున్నారు! ఈ తరగతి ఎంత అద్భుతమైనదో చూడండి - ఎవరెవరు ఇందులో చదువుతున్నారు! అబలలు, కుబ్జలు, సాధువులు కూడా ఒక రోజు వచ్చి కూర్చుంటారు. వృద్ధ మాతలు, చిన్న పిల్లలు మొదలైన వారందరూ కూర్చొని ఉన్నారు. ఇటువంటి పాఠశాలను ఎక్కడైనా చూశారా? ఇక్కడ స్మృతి చేసే శ్రమ ఉంది. ఈస్మృతియే సమయము తీసుకుంటుంది. స్మృతి కొరకు పురుషార్థము చేయడం కూడా జ్ఞానమే కదా. స్మృతి కొరకు జ్ఞానము కావాలి. చక్రమును అర్థము చేయించడం కూడా జ్ఞానమే. దీనిని సహజమైన సత్య-సత్యమైన ప్రకృతి చికిత్స అని అంటారు. మీ ఆత్మ పూర్తి పవిత్రమైపోతుంది. అది శరీరానికి చికిత్స, ఇది ఆత్మకు చికిత్స. ఆత్మలోనే మలినము చేరుతుంది. మంచి బంగారముతో చేసే ఆభరణము కూడా మంచిగానే ఉంటుంది. శివబాబా మన సన్ముఖంలో వచ్చి ఉన్నారని పిల్లలకు తెలుసు. పిల్లలు తండ్రిని తప్పకుండా స్మృతి చేయాలి. ఇప్పుడు మనము వాపసు వెళ్లాలి. ఈ వైపు నుండి ఆ వైపుకు వెళ్ళాలి. తండ్రిని, వారసత్వాన్ని అంతేకాక ఇంటిని కూడా స్మృతి చేయండి. అది మధురమైన శాంతి గృహము (స్వీట్ సైలెన్స్ హోమ్). అశాంతి వల్లనే దు:ఖము కలుగుతుంది. శాంతి ఉంటేనే సుఖము ఉంటుంది. సత్యయుగంలో సుఖము, శాంతి, సంపద అన్నీ ఉంటాయి. అక్కడ యుద్ధము, జగడాల మాటే ఉండదు. పిల్లలకు ఇదే చింత ఉండాలి - మేము సతోప్రధానంగా, సత్యమైన బంగారుగా అయినప్పుడే శ్రేష్ఠ పదవిని పొందగలము. ఈ ఆత్మిక భోజనము తిన్న తర్వాత నెమరు వేయాలి. ఈ రోజు ఏ ఏ కొత్త పాయింట్లు విన్నాను. రెండు రకాల యాత్రలుంటాయని కూడా తెలిపించారు - ఆత్మిక యాత్ర మరియు శారీరిక యాత్ర. ఈ ఆత్మికయాత్ర మాత్రమే ఉపయోగపడ్తుంది. భగవానువాచ - 'మన్మనాభవ'. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

**ధారణ కొరకు ముఖ్య సారము:**

1. ఈ వినాశనము కూడా శుభ కార్యము కొరకే జరుగుతుంది కనుక భయపడరాదు. కళ్యాణకారి తండ్రి సదా కళ్యాణకారి కర్తవ్యాలనే చేయిస్తారు, ఈ స్మృతి ద్వారా సదా సంతోషంగా ఉండాలి.

2. సదా ఇదే చింత ఉండాలి - సతోప్రధాన సత్యమైన బంగారముగా అయి శ్రేష్ఠ పదవిని పొందాలి. లభించిన ఆత్మిక భోజనాన్ని నెమరు వేయాలి.

వరదానము :- " సత్సంగం ద్వారా ఆత్మిక రంగును వేసే సదా హర్షితము మరియు డబల్ లైట్ భవ "

ఏ పిల్లలైతే తండ్రిని హృదయపూర్వకంగా సత్యమైన సాథీగా చేసుకుంటారో, వారికి సాంగత్యము యొక్క ఆత్మిక రంగు సదా అంటుకునే ఉంటుంది. బుద్ధి ద్వారా సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు మరియు సద్గురువుల సాంగత్యం చేయడమే సత్సంగము. ఎవరైతే ఈ సత్సంగంలో ఉంటారో, వారు సదా హర్షితంగా, డబల్‌లైట్‌గా ఉంటారు. వారికి ఎటువంటి భారమూ అనుభవమవ్వదు. వారు - నేను భర్‌పూర్‌గా ఉన్నాను, సంతోషాల ఖజానా(గని) నా జతలో ఉంది, తండ్రిదంతా నాదైపోయింది అని అనుభవం చేస్తారు.

స్లోగన్ :- " మీ మధురమైన మాటలు మరియు ఉమంగ-ఉత్సాహాల సహయోగం ద్వారా వ్యాకులతలో ఉండువారిని శక్తివంతులుగా చేయండి. "

-: ఓంశాంతి :-

## జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు

## బ్రహ్మ బాబా యొక్క 18 అడుగులు

### 1. నిరంతర యోగి లక్షణాలు:

ఎలాగైతే బ్రహ్మ బాబా యొక్క ప్రతి సంకల్పం విశ్వ కల్యాణ సేవ కోసం ఉండేది, ప్రతి మాటలో నమ్రత, నిర్మాణత మరియు మహానత అనుభవం చేయించారు. స్మృతి స్వరూపంలో ఒక వైపు అనంతమైన మాలిక్ తనం , ఇంకోవైపు విశ్వ సేవాధారి గా, ఒక వైపు అధికారితనం యొక్క నషా, ఇంకో వైపు సర్వుల పట్ల సత్కారిగా, సర్వ ఆత్మల పట్ల దాతగా, వరదాతగా అయి . వదిలేసే లేక, గ్లాని చేసే ఆత్మలపై కూడా కళ్యాణకారి ఆత్మ గా అనుభవం చేయించారు, అలా ఫాలో ఫాదర్ గా అవ్వండి. ప్రతి ఆత్మ కు స్వయం కంటే ముందుకు వెళ్లేందుకు శుభభావనలు ఉంచుతూ విశ్వ కళ్యాణకారిగా అవ్వండి. ఇవే నిరంతర యోగి **లక్షణాలు.**